

2 లో..

## పటిష్ట బందోబస్తుతో పదో తరగతి పరీక్షలు నిర్వహణ

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహార్

ఉ॥ 04 : 40




# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

శుక్రవారం 7, ఏప్రిల్ 2023 8 పేజీలు




## రాహుల్ గాంధీని కాపాడుకోవడం అంటే దేశాన్ని కాపాడడమే...!!

2 లో..

- -భట్టి పాదయాత్ర కాంగ్రెస్‌కు సత్తువనిస్తుందా.? ఇందిరమ్మ రాజ్యాన్ని తెస్తుందా.?
- -మల్లు మేనియా రాష్ట్రంలో అధికారాన్ని కట్టబెడుతుందా
- -కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సింగరేణికి పునర్జీవం పోస్తాం

## పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్ల నిషేధం



2 లో..

- పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్ల నిషేధం,
- 144 సెక్షన్ అమలు
- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు
- పదవతరగతి పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లపై సమీక్ష

పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

వరుసగా జరుగుతున్న పదవతరగతి పేపర్ లీకేజ్ పరిణామాల వ్యవహారంపై స్పందించిన పోలీసు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. సజావుగా పరీక్షలు నిర్వహించాలని అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి..

## "కంటి వెలుగు"ను సద్వినియోగం చేసుకోవాలి



- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

2లో...

లక్ష్మణచాంద, ప్రభాతవార్త : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని పార్‌పెల్లి గ్రామంలో గురువారం రోజు కంటి వెలుగు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## జిల్లాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

లక్ష్మణ చాంద, ప్రభాతవార్త : నిర్మల్ జిల్లా లక్ష్మణ చాంద మండలంలోని పొట్టపెల్లి గ్రామంలో గల అంగన్ వాడీ, ప్రైమరీ స్కూల్‌ను గురువారం రోజు జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.



2 లో..

అంగన్‌వాడీ కేంద్రంలోని హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి స్టాక్ రూమ్‌లోని సరుకులను, రిజిస్టర్‌లో నమోదైన ప్రకా రంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు.

## పోటీ పరీక్షలకు యువత పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలి

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

ప్రభుత్వం ఉద్యోగాల పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు పట్టుదలతో చదవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయం, అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను ఆకస్మిక తనిఖీ చేసి గ్రంథాలయం, స్టడీ సర్కిల్ పరిసరాలను పరిశీలించారు.

2లో..

## అంజన్న స్వామికి భక్తుల శతకోటి మొక్కులు

2 లో..



- ఊరూ వాడ, వాడల ఘనంగా హన్మన్ జన్మోత్సవ వేడుకలు
- భక్తులతో కిటకిటలాడిన అంజన్న ఆలయాలు
- అంజన్న ఆలయాల వద్ద పెద్ద ఎత్తున అన్నదానాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

శ్రీరాముడు నమ్మిన బంటు హనుమంతుడు అంటూ, వారిద్దరి మధ్య స్నేహబంధం ప్రపంచ లోకాలకు తెలుసూ. నేటికి హనుమంతుడు సజీవంగానే ఉన్నాడని భక్తులు నమ్ముతుంటారు.

# రాహుల్ గాంధీని కాపాడుకోవడం అంటే దేశాన్ని కాపాడడమే

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** ఏఐసీసీ ఇచ్చిన పిలుపువేరకు పిప్రిలో మొదలైన భట్టి పాదయాత్ర గురువారం 22వ రోజుకు చేరింది 40గ్రామాల గుండా సాగిన ఈ పాదయాత్ర ప్రతి గడపను స్పృశిస్తూ, ప్రతి ఒక్కరి బాధను అర్థం చేసుకుంటూ వారిలో ధైర్యాన్ని నింపుతూ, గిరిజన గుమాల్లోనూ, తండాల్లోనూ, సాదా సీదాగా ఆయన చేస్తున్న పాదయాత్ర ఆనాటి రాజశేఖర్ రెడ్డిని గుర్తుకు తెస్తుందా? ఈరోజుల్లో పాదయాత్ర అంటే మంది, మార్బలంతో లగ్జరీ వాహనాల్లో కూర్చొని జరుగుతూ ఉంటుంది. కానీ పొలంగట్లపై స్నానాలు చేస్తూ భూశయణం చేస్తూ, అందరితో పాటు టెంట్ల క్రింద కూర్చుని భుజిస్తూ, హంగు ఆర్భాటాలు లేకుండా, సాదాసీదాగా సాగుతున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 40 గ్రామాల గుండా రకరకాల సమస్యలను బాధలను, శ్రవణం చేస్తూ ఆకలింపు చేసుకుని, సమస్యలపై స్పందిస్తూ నేనున్నాంటూ గిరి జనులను ఓదారుస్తూ, రైతులను ఓదా రుస్తూ, సాగుతున్న విధానం కాంగ్రెస్ పార్టీకి సత్తుఅవుతుంది అనడంలో ఎలాంటి అతియోశక్తి లేదు. అడవి బిడ్డల గురించి కర్షకుల గురించి, సింగరేణి శ్రామికుల గురించి, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న తీరు



ప్రజలలో కొత్త చైతన్యానికి పునాది కావచ్చు, రాష్ట్రంలో జరుగుతున్న లీకేజిల వ్యవహారంపై కూడా స్పందించిన తీరు,, నాయకుడిగా భట్టి విక్రమార్క కంటే కాంగ్రెస్ పార్టీకే ఎక్కువ ప్రతిఫలాన్ని తెచ్చిపెడుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. రాహుల్ గాంధీని కాపాడితే దేశాన్ని కాపాడినట్లే అనడం, కాంగ్రెస్‌పై గాంధీ కుటుంబంపై తనకున్న అపార విశ్వాసం ఏమిటో అర్థం అవుతుంది. రాజకీయ విశ్లేషకులు కూడా భట్టి పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవాన్ని తెచ్చిపెట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్ల నిషేధం, 144 సెక్షన్ అమలు



**మొదటి పేజి తరువాయి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జిల్లాలోని పోలీస్ అధికారులతో మాట్లాడి పదవ తరగతి పరీక్ష కేంద్రాల దగ్గర ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పరీక్షా కేంద్రాల్లోనికి సెల్ ఫోన్లను అనుమతించరాదని, విధుల్లో ఉన్న అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకెళ్లేందుకు వీలు లేదు అని, ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రం చుట్టూ 100 మీటర్ల వరకు ఎవరిని లోపికి రానియ్యకుండ విధులు నిర్వర్తించాలని, పరీక్షా కేంద్రాల దగ్గర ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేయించాలి. పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎవరు గుంపులు గుంపులుగా ఉండరాదని సీపీ తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. మంచిర్యాల జిల్లాలోని పోలీసు అధికారులు సిపి ఆదేశాల మేరకు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేసి, స్వయంగా కేంద్రాలను తనిఖీ చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని వారు సూచించారు. చెన్నూర్ పరిధిలోని పరీక్షా కేంద్రాలనె ఏసీపీ నరేందర్, మంచిర్యాల పరిధిలోని పరీక్షా కేంద్రాలనె ఏసిపి సుధీర్ రామ్‌నాథ్ కేకన్, బెల్లంపల్లి పరిధిలోని పరీక్షా కేంద్రాలను ఎసిపి సదయ్య, పర్యవేక్షించారు. మూడవరోజు జరిగిన ఆంగ్ల పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

లక్ష్మణచాంద, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమంలో ఎంతమంది కంటి పరీక్షలు చేయించుకున్నారని, దానికి సంబంధించిన రిజిస్టర్‌ను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్నం వరకు 104 మంది పరీక్షలు చేయించుకున్నారని, కంటి సమస్యలు ఉన్నవారందరూ శిభిరాలలో కంటి పరీక్షలు చేయించుకునే విధంగా చూడాలని వైద్య సిబ్బంది, అధికారులకు కలెక్టర్ సూచించారు. కంటి చూపుకు సరిపోయే రీడింగ్ అద్దాలను అవసరమైన మేరకు అందించాలని, కంటి వెలుగు శిభిరాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**మొదటి పేజి తరువాయి :** మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నారా అని అంగన్‌వాడీ టీచర్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ పిల్లలతో ముచ్చటించి పాటలుపాడమనఇ అడగగా ఆడుతూపాడుతూ వినిపించారు. అలాగే బోర్డుపై ఉన్న చార్ట్‌లో ఏమి ఉన్నాయని అడగగా పిల్లలు బొప్పాయి, అరటి, సపోటా అని చక చక సమాధానం చెప్పారు. దీంతో కలెక్టర్ ఆనందం వ్యక్తం చేస్తూ ఇంకా చిన్నారుల్లో ఆలోచనలు రేకెత్తిస్తూ మేథోశక్తిని పెంచేదిశగా విద్యను అందించాలన్నారు. అలాగే గ్రామంలోని పల్లె ప్రకృతివనం, క్రీడాప్రాంగణంను పరిశీలించి, ప్రకృతివనం, కిచెన్‌గార్డును అక్కడున్న వాతావరణం పచ్చదనంతో కళకళలాడుతూ ఉండడంతో చాలా బాగుందని అధికారులను అభినందించారు. అలాగే కేజీబీవీ పాఠశాలలో మధ్యాహ్న భోజనంను కలెక్టర్ పరిశీలించారు. బాలికల విద్యాలయంలో కలియతిరుగుతూ ప్లాంటేషన్ బాగాలేదని, బార్డర్ ప్లాంటేషన్ చేయాలని, ఈజీఎస్ కింద టాయిలెట్స్, తదితర పనులు చేయించుకోవాలని ప్రిన్సిపాల్ నవితను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్యామ్‌రావు రాథోడ్, తహసిల్దార్ కవిత రఎడ్డి, ఎంపిడివో మోహన్, ఎంపివో నసీరొద్దిన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు హైమావతి, ముత్యంరెడ్డి, రాజమణి, రాజేంధర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు యువత పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలి

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ కొరకు నొటిఫికేషన్ వెలువరించనున్న సందర్భంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగ పడుతాయని,



గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లాలోని విద్యార్థులు, అభ్యర్థుల కొరకు శాఖ గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు, అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచాలని త్రాగునీరు అవసరమైన ఏర్పాట్లు చేయాలని నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న స్వామికి భక్తుల శతకోటి మొక్కులు

**మొదటి పేజి తరువాయి :** రామాయణంలో కీలకఘట్టంగా వ్యవహరించిన హనుమంతుడి జీవిత చరిత్ర, మన పురాణాలు చెబుతున్నాయి. ప్రతీ ఊరిలో ఆంజనేయస్వామి ఆలయం ఉంటుందని, ఆంజన్న లేని ఊరు ఉండదు, వాడ ఉండదు. గురువారం రోజు నిర్మల్



జిల్లా కేంద్రంలో ఆంజనేయస్వామి జయంతిని జిల్లా ప్రజలు అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరుపుకున్నారు. నిర్మల్ పట్టణంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి చింతకుంట వాడ,బోయవాడ, బుధవార్‌పేట్, బాలాజీవాడ, భాగ్యనగర్ హనుమాన్ ఆయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి హనుమాన్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే మహిళా భక్తులు కూడా హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ కొరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ట్రినిటి హైస్కూల్, కార్మల్ కాన్వెంట్ హైస్కూల్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లు చేసిన 10వ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలను కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలోనికి ఎవరిని మొబైల్ ఫోన్ తీసుకువెళ్లేందుకు అనుమతించకూడదని, పరీక్ష కేంద్రంతో పాటు సమీప ప్రాంతాలను పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో 10వతరగతి వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 55 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో 10వేల 125 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనుండగా 172 మంది ప్రైవేట్ విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో కంట్రోల్ కూం నం.08736-252420 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు పరీక్షా కేంద్రాలలో పూర్తి స్థాయి ఏర్పాటు చేయడం జరిగిందని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు.



## పదవ తరగతి పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ కొరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ట్రినిటి హైస్కూల్, కార్మల్ కాన్వెంట్ హైస్కూల్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లు చేసిన 10వ తరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలను కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలోనికి ఎవరిని మొబైల్ ఫోన్ తీసుకువెళ్లేందుకు అనుమతించకూడదని, పరీక్ష కేంద్రంతో పాటు సమీప ప్రాంతాలను పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో 10వతరగతి వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 55 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో 10వేల 125 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనుండగా 172 మంది ప్రైవేట్ విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో కంట్రోల్ కూం నం.08736-252420 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా కేంద్రాలలో పూర్తి స్థాయి ఏర్పాటు చేయడం జరిగిందని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పటిష్ట బందోబస్తుతో పదో తరగతి పరీక్షలు నిర్వహణ

### జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:

పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పీటిసి బాయ్స్, జూనియర్ కాలేజ్, జిల్లా పరిషత్ బాలుర పాఠశాల కాగజ్‌నగర్ నందు జిల్లా ఎస్పీ కె. సురేష్‌కుమార్ తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ గురించి సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష నిర్వహణ సిబ్బంది, పోలీసు సిబ్బందికి మొబైల్ ఫోన్స్ లోనికి అనుమతి లేదని ఎస్పీ తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందు, ఏ సమస్య ఉన్న వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలని పరీక్ష నిర్వహణ సిబ్బందికి తెలిపారు. జిల్లా ఎస్పి వెంట జిల్లా అదనపు ఎస్పీ అచ్చేశ్వర్‌రావు, ఆసిఫాబాద్ డీఎస్పి శ్రీనివాస్, కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, ఆసిపాబాద్ సీఐ రాణా ప్రతాప్ ఉన్నారు.

# తెలంగాణలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్

## - దేశవ్యాప్తంగా మోదీ హవా కొనసాగుతుంది

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్ పట్టణంలో పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నాయకులు అందరూ కలిసి బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జెండా ఆవిష్కరించారు. అనంతరం నాయకురాలు జానుభాయ్ రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ సరిగ్గా 43 ఏళ్ల క్రితం ఆవిర్భవించిందని, ఆ తర్వాత జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో కేవలం రెండంటే రెండు లోక్‌సభ సీట్లను మాత్రమే గెలుచుకున్న భారతీయ జనతాపార్టీ ఆ తర్వాత దేశంలో శరవేగంగా విస్తరించిందని అన్నారు. ఆ తర్వాత



పార్టీ కేవలం 16 ఏళ్లలోనే తొలిసారి దేశ పాలన పగ్గాలను చేజిక్కించుకుందని అన్నారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలు ఒకవైపు అయితే బీజేపీ ఒక్కటి మరోవైపు అన్నస్థాయి నఉంచి పలు పార్టీలనఉ తమ విధానాల ద్వారా ఆకర్షించి సంకీర్ణ ప్రభుత్వాల శకంలో విజయవంతమైన పూర్తికాలం పాలనను అందించి తొలి పార్టీగా బీజేపీ పెరు గాంచిందన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్ మాట్లాడుతూ దేశంలో రాజకీయ సంచలనం నరేంద్రమోడీ సారథ్యంలో తిరుగులేని సంఖ్యాబలంతో ముందుకు వెళ్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రాష్ట్రంలో, కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కారు తప్పకవస్తుందని అన్నారు. ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి అమరవేణి నారాగౌడ్ మాట్లాడుతూ ఏప్రిల్ 6 నఉంచి 14వ తేది వరకు గ్రామ గ్రామాన ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పడాల రాజశేఖర్, ఆకుల శ్రీనివాస్, దేశాయి రాము, స్వామి, రవీంధర్, మల్లేష్, ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# అంజన్న స్వామి ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే రేఖ

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ మండలం గోసంపల్లె గ్రామంలోని హనుమాన్ మందిరంలో జరుగుతున్న హనుమాన్ జయంతి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఆలయ కమిటి వారు ఎమ్మెల్యేను శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆలయ కమిటికి 30 వేల రూపాయలు విరాళం అందించారు. అలాగే ఆలయ అభివృద్ధికి దేవాదాయశాఖ నుంచి నిధులు మంజూరు చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో కార్యకర్తల బలగంతోనే విజయం

సారంగాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో గురువారం రోజున బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జామ్ గ్రామంలో బీజేపీ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కరిపె విలాస్ మాట్లాడుతూ బీజేపీకి కార్యకర్తలే బలమని, ఎందరో కార్యకర్తల త్యాగం వల్లే ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా గుర్తింపు పొందిందన్నారు. రానున్న ఎన్నికల్లో గోల్కొండ కోటాపై బిజెపి జెండా ఎగురవేయడం లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆడెపు మహేంధర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ తిరుమల చారి, బూత్ అధ్యక్షులు బలస్ట్ నవీన్, బండి సురేష్, జాదవ్ ధన్‌రాజ్, గంధం సురేష్, జీవన్, గంగాధర్, రవితేజ, తెడ్డు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు



## హనుమంతునికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



హనుమాన్ జయంతి సందర్భంగా నిర్మల్ మండలంలోని ఎల్లపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం రోజు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హనుమాన్ ఆలయం లేని ఊరు ఉండదని అన్నారు. ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలపై ఎళ్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీంధర్‌రెడ్డి, అల్లోల సురేంధర్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పెంబి అడవులలో బీఎస్సీ ఫారెస్ట్రీ విద్యార్థుల సందడి

పెంబి, ప్రభాతవార్త :

పెంబి మండలంలోని అడవులలో ఎఫ్‌సిఆర్ఐ ములుగు జిల్లాకు సంబంధించిన బీఎస్సీ విద్యార్థులు పర్యటించారు. విజ్ఞాన యాత్రలో భాగంగా అడవులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పెంబి ఎఫ్ఆర్‌వో రామకృష్ణ రావు, సెక్షన్ అధికారులు రవి, శ్రీనివాస్‌లు మండలంలోని అడవుల గురించి వివరించారు.

## న్యాక్ శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన డైరెక్టర్

భైంసారూరల్, ప్రభాతవార్త :



భైంసా మండల కేంద్రంలోని దేగాం గ్రామంలో శిక్షణ కేంద్రాన్ని సత్యపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేగాం సెంటర్‌లో భవన నిర్మాణ కారఖ్మికులకు మేస్త్రీ, ఎలక్ట్రానిక్ పనుల గురించి ఆయన వివరించారు. శిక్షణ పొందిన వారికి ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. లేబర్‌కార్డు లేనివారు కూడా పనిచేసే వాళ్లకు ఇప్పిస్తామని అన్నారు. లేబర్ కార్డు వచ్చినటువంటి సౌకర్యాలు ప్రభుత్వం నుంచి లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఏడి, ఆదిలాబాద్ ఏడి నిర్మల్ ఇంచార్జి దేవంత్ రమేష్, శిక్షకులు వాగుమారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన జన్మదిన వేడుకలు

బెజ్జూర్ ,ప్రభాతవార్త:

బెజ్జూర్ మండలంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ భక్తులు పలు గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కాషాయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. బెజ్జూర్ మండల కేంద్రంతో పాటు ఎల్కపల్లి, సిద్దాపూర్, కుశ్నపల్లి, పాపన్నపేట్ గ్రామాల్లో హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఆయా ఆలయాల్లో ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున మండలంలోని హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

## షార్ట్ సర్క్యూట్‌తో ఎకరం మొక్కజొన్న పంటనష్టం

లోకేశ్వరం, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండలంలోని సాద్‌గాం గ్రామంలోని గౌరోల్ల పెద్ద భూమన్న తండ్రి భోజన్న రైతుకు చెందిన చేనులో షార్ట్ సర్క్యూట్ వల్ల ఎకరం మొక్కజొన్న పంటకు నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరం వరకు మొక్కజొన్న పంటనష్టం జరిగిన వాటిని అధికారులు ప్రభుత్వం గుర్తించి తమకు న్యాయం జరిగేలా అధికారులు చూడాలని రైతు తెలియజేశాడు.

## ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి భూమిపూజ

పెంబి, ప్రభాతవార్త :



పెంబి మండల కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు అదనపు గదుల కొరకు నిధులు మంజూరు కావడంతో గురువారం రోజు ఎమ్మెల్యే రేఖానాయక్ భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేఖానాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని, సీఎం కేసీఆర్, వైద్య శాఖ మంత్రి హరీష్‌రావు ప్రభుత్వ ఆసుపత్రులపై సమీక్ష జరుపుతూ మెరుగైన వైద్య పరికరాలు అందించి మెరుగైన వైద్యం అందిస్తున్నారన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ గల్లీలో నిర్వహిస్తున్నామని అన్నారు. మండలంలో పలువురికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ పుప్పాల శంకర్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల నరేంధర్‌రెడ్డి, ఎంపిడివో సుధాకర్, వైస్ ఎంపిపి గంగారెడ్డి, సర్పంచ్‌లు పూర్ణచందర్‌గౌడ్, సుధాకర్, మహేంధర్, విక్రమ్ నాయక్, నాయకులు పొన్న రాజేంధర్, విలాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నూతన కార్యవర్గం ఎన్నిక

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ మండలంలోని రత్నాపూర్‌కాండ్లి గ్రామంలో గురువారం రోజు అంబేద్కర్ మాల సంఘం కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దేవోళ్ల దావిద్, దేవోళ్ల జానిని, అధ్యక్షులుగా దేవోళ్ల రాజు, జనరల్ బాడీ సభ్యులుగా దండు మర్రెన్న, దేవోళ్ల రమణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# ఘనంగా బిజేపి ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



గురువారం రోజున భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని స్థానిక ఐబి, ఉత్కూర్ చౌరస్తా, భాగత్ సింగ్ నగర్, మోదెల, గంపలపల్లి, ఇటిక్యాల మొదలైన పలోచోట్ల బిజేపి శ్రేణులంతా బిజేపి జెండా ఎగరవేసి భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రధాని నరేంద్రమోడి చేసిన మన్ కి బాత్ ప్రసంగాన్ని మోదెల గ్రామలో వినడం జరిగింది. ఈ సందర్భంగా బిజేపి నాయకులు మాట్లాడుతూ బిజేపి కేవలం 2ఎంపి సీట్లతో మొదలై అంచెలంచెలుగా ఎదుగుతూ 303 ఎంపి స్థానాలను కైవసం చేసుకుందని అని తెలిపారు. రాబోయే రోజుల్లో 400 సీట్లను గెలుచుకునే లక్ష్యంతో బిజేపి కార్యకర్తలు పనిచేస్తున్నారని అన్నారు. బిజేపి ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఉందని, అత్యంత సభ్యత్వం కలిగి ఉన్న పార్టీ బిజేపి అని అన్నారు. ప్రపంచ దేశాలు అన్ని ఆదర్శంగా తీసుకుంటున్న పార్టీ బిజేపి అని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కుటుంబ పాలన అంతమొందించే పార్టీ కేవలం బిజేపి మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వీరమల్ల హరిగోపాలరావు, జిల్లా కోశాధికారి గుండా ప్రభాకర్, రాష్ట్ర సెల్ కన్వీనర్ తమ్మినేని శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు వేముల మధు, అధికార ప్రతినిధి బుద్ద లక్ష్మణ్, ముస్కార్ గంగన్న, ఉపాధ్యక్షులు శివశంకర్, మోటపలుకుల సతీష్, ఎగ్గడి నాగరాజు, గడమల చంద్రయ్య, పాంచాల రమేష్, బిజేపి నాయకులు బాణాల రత్నం, పసుపునుటి సత్యం, సమరసింహ, పసుపునిటి వెంకటేష్, సిద్దార్ద్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## ఆటోనగర్ సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం

మంచిర్యాల, ప్రభాతవార్త



గురువారం రోజు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆటో నగర్ అసోసియేషన్ సమస్యలపై అధ్యక్షుడు కారుకూరి చంద్ర మౌళి, ఉపాధ్యక్షుడు కొండలరావు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలపై మా షాపుల ముందు లారీలు పెట్టి రిపేరు చేసినప్పుడు పోలీసు వారు ఫోటో కొట్టి ఫైన్ వేస్తున్నారని ఇలాంటివి కాకుండా మంచిర్యాలలో ఆటోనగర్ అసోసియేషన్‌కి ఒక ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అధ్యక్షుడు చంద్రమౌళి తెలిపారు. అనంతరం ఆటోనగర్ ఏర్పాటు చేయాలని మంచిర్యాల డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్‌కి కూడా వినతిపత్రం ఇవ్వడం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటోనగర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పులి రాయమల్లు, ఉపాధ్యక్షుడు కొండలరావు, గౌరవ ఆటోనగర్ అసోసియేషన్ సభ్యులు రాము, వెంకటేశ్వర్లు, రమేష్, అశోక్, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గూడెం సత్యదేవుని సన్నిధిలో చైత్ర పౌర్ణమి(హనుమాన్ జయంతి) సందడి

దండేపల్లి, ప్రభాతవార్త

మండలములోని గూడెం గ్రామములో వెలసిన ఏకైక తెలంగాణ అన్నవరంగా పేరు గాంచిన శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానము చైత్ర పౌర్ణమి హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. ప్రతి పౌర్ణమి మాదిరిగానే ఈ జిల్లా నుండే కాక చుట్టు ప్రక్కల జిల్లాల నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు దర్శనార్థం విచ్చేసినారు. సుమారు 182 జంటలు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు



చేసుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు వ్రతములు ఆచరించిన తర్వాత దేవాలయ ప్రాంగణములో వంటలు చేసుకున్నారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానము కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ తగు ఏర్పాట్లు చేశారు. భక్తులకు దర్శనముకు ఇబ్బంది కలుగకుండా క్యూలైన్లు ఏర్పాటు భక్తులకు ప్రతి పౌర్ణమి మాదిరిగా దాత జెల్ల సతీష్-రాధా దొంపూర్ సుమారు 600మందికి అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. భక్తులకు త్రాగునీటి వసతి కల్పించారు. వాహనములు నియంత్రణ లడ్డు, పులిహోర ప్రసాదం అందుబాటులో ఉంచారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అర్చకులు, సిబ్బంది విధులు నిర్వహించారు.

## అడుగడుగునా గుంతలు.. రాకపోకలకు తిప్పలు

హాజీపూర్, ప్రభాతవార్త



మండలంలోని పెద్దంపెట్ దొనబండ దారి గుంతలు పడి అధ్వానంగా మారింది వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దెబ్బతిన్న రోడ్డుకు సకాలంలో మరమ్మత్తులు చేపట్టకపోవడంతో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే పెద్దంపెట్, గొల్లపల్లి, కొండాపూర్ గ్రామాల ప్రజలతో పాటు ఈ మార్గంలోనే లక్షెట్టిపేట మంలంలోని బల్రావుపేట్, జెండా వెంకటాపూర్, తిమ్మాపూర్ తదితర గ్రామాలకు ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. అధ్వాన రోడ్డు వల్ల వాహనాలు పాడువుతున్నాయని, ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

## బస్సు క్రింద పడి కండక్టర్ మృతి

మంచిర్యాల, ప్రభాతవార్త



గురవారం ఉదయం 10:30 గంటలకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్సు డిపో ముందర ప్రమాదవశాత్తు బస్సు కిందపడి కండక్టర్ మృతి చెందాడు. మృతుడు ఆదిలాబాద్ డిపో సంబంధించిన కండక్టర్ గంగారాం వయస్సు 50గా గుర్తించారు. ఉదయం విధి నిర్వహణలో భాగంగా బస్సు బస్టాండ్‌లో పార్కింగ్ చేసి దాహం తీర్చుకునేందుకు డిపోకు వెళ్లే క్రమంలో మంచిర్యాల డిపోకు సంబంధించిన టియస్ 19 జెడ్0023 నంబర్ గల బస్సు ప్రమాదవశత్తు ఎక్కడంతో మృతి చెందాడు. బస్సు నడిపి ప్రమాదాన్ని కారుకుడైన డ్రైవర్ తిరుపతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన హాజీపూర్ ఎస్సై

హాజీపూర్, ప్రభాతవార్త




హాజీపూర్ ఎస్సైగా నరేష్ కుమార్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. నరేష్ 2014 ఎస్సై బ్యాచ్ కాగా గోదావరిఖని పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ ఇటీవల జరిగిన బదిలీలో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి హాజీపూర్ ఎస్సైగా బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన నరేష్ కుమార్ మాట్లాడుతూ పెండ్లి పోలిసింగ్ విధానంలో తన వంతు బాధ్యతగా పనిచేస్తానని, పోలీసులు ఉన్నది ప్రజల కోసం అని పేర్కొంటూ మండలంలో ఎవరైనా తమ సమస్యలు నేరుగా సంప్రదించి పరిష్కరించుకోవచ్చునన్నారు. గంజాయి రవాణా, అసాంఘిక కార్యకలాపాలు తదితర సంఘటన చోటుచేసుకోకుండా విధుల నిర్వహణ సాగుతుందని తెలిపారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై ఉదయ్ కిరణ్ మండలంలోని కొలంగూడ గిరిజనులకు అండగా నిలిచి వారికి అందించిన సేవలతో పాటు విధుల నిర్వహణలో పలువురి మన్నలను పొందారు.

## బిజేపి, కి హటావో దేశ కి బచావో పోస్టర్ల విడుదల

లక్షెట్టిపేట, ప్రభాతవార్త

మార్కెట్ యార్డులో ఏప్రిల్ 14 నుండి మే 14 వరకు ఇంటింటా సిపిఐ కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మేకల దాసు మాట్లాడుతూ బిజేపి హటావో దేశ్‌కి బచావో పేరుతో దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ప్రతి గ్రామంలో ప్రజల వద్దకు వెళ్లి మోడి నాయకత్వంలోని బిజేపి ప్రభుత్వం ఆవలంభిస్తున్న విధానాలు దేశంలో వివిధ రంగాల్లో జరుగుతున్న అన్యాయాన్ని దేశ సమైక్యత సమగ్రతలకు వాటిల్లే ప్రమాదాలను ప్రభుత్వ విధానలను వివరించాలని ప్రమాదకర ఫాసిస్టు నిరంకుశ హిట్లర్ తరహా పాలన అందిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుతానఇన్ని 2024 ఎన్నికల్లో ఓడించి మన వంతం నిరూపించుకోవాలన్నారు. వామపక్ష ప్రగతిశీల లౌకిక ప్రజాస్వామ్య శక్తులతో కూడిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రజలను చైతన్యపసరిచే విధంగా సిపిఐ పార్టీ జాతీయ సమితి ప్రతి ఇంటి ఇంటికి సిపిఐ నినాదంతో ముందుకు పోతుందని ఏప్రిల్ 14 నుంచి మే 15 వరకు జరిగే ఇంటింటా సిపిఐ కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మేదరి దేవవరం, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం రవి, రాజన్న, సత్తయ్య, బానేష్, రాజు తదితరులు

## హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే

జన్నారం, ప్రభాతవార్త

హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే రేఖ శ్యామ్ నాయక్ పాల్గొన్నారు. గురువారం రోజున హనుమాన్ జయంతి సందర్భంగా జన్నారం మండల కేంద్రంలోని పైడిపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ పాల్గొని స్వామి దర్శించుకున్నారు. ఆలయంలో జరుగుతున్న ప్రవచన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి నామ స్మరణ చేస్తూ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అదే విధంగా అక్కడనే ఉన్న శివాలయంలో శివుణ్ణి దర్శించుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారికి సిఎం సహాయనిధి ద్వారా మంజూరు అయిన మూడు లక్షల ఎనభై ఐదు వేల రూపాయాల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల ప్రజలకు సిఎం సహాయనిధి సంజీవినీల పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోనకల్ సర్పంచ్ జక్కు భూమేష్, ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు రియజోద్దిన్, వైస్ ఎంపిపి సూతరి వనయ్,



సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు జాడి గంగాధర్, పార్టీ ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ముత్యం సతీష్, వైస్ చైర్మన్ గొట్ల రాజేష్ యాదవ్, పోనకల్, జన్నారం ఉపసర్పంచులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, జంగం రవి, ఇప్ప రాకేష్, లక్ష్మినారాయణ, రమేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ జెండా విష్కరణ

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:**



కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజా కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భాజపా జెండాను గురువారం సిర్పూర్ నియోజకవర్గ భాజపా నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతిజ్ఞ ఏమనగా తెలంగాణ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, అవినీతి అంతరమొందించడానికి సాగుతున్న ఈ పోరాటంలో నేను భాగస్వామినవుతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ, భాజపా రాష్ట్ర బీసి మోర్చా కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్, పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, బీసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జాడి దీపక్, ఏబివిపి జిల్లా అధ్యాక్షులు డోంగ్రి అరుణ్, పిర్సింగుల తిరుపతి,రమేష్, చిప్పకూర్తి శ్రీనివాస్, కామిరే బాబురావు, అనిల్‌కుమార్, పర్ష బండు, కొండ తిరుపతి, రావుల నరేష్, పంబాల రమేష్, సింగం సదానందం, జలెందర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జన్మదిన వేడుకలు

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త:**



హనుమాన్ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలో భక్తులు ఘనంగా నిర్వహించారు. గురువారం కేస్లాపూర్ అంజనేయ స్వామి ఆలయంలో అర్చకుడు శిరీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు. వారు మాట్లాడుతూ నిత్యం దైవ ఆరాధన చేయాలని, అధ్యాత్మిక జీవితం గడపాలని, ప్రజలకు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎళ్లవేళాల ఉంటాయని పేర్కొన్నారు. జయంతిని పురస్కరించుకొని స్వాములకు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, అనంతరం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, జడ్పీటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, మార్కెట్ కమిటి చైర్మన్ గాదవేణి మల్లేష్, మాజీ ఎంపిపి బాలేష్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వెంకన్న, మహిళ నాయకులు మంగ, రాపర్తి కార్తిక్, ప్రజా ప్రతినిధులు, హనుమాన్ భక్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**సిర్పూర్(టి),ప్రభాతవార్త :**

సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని పదో తరగతి పరీక్ష కేంద్రాలను కుమ్రం భీం జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు గురువారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని సాంగీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలకు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎలాంటి మాస్ కాపియింగ్ పాల్పడకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. పదో తరగతి పరీక్షలకు ప్రత్యేక అధికారులుగా తహసీల్దార్ రియాజ్‌అలీ, ఎంపీడీఓ రాజేశ్వర్, ఎస్ఐ దీకొండ రమేష్‌గౌడ్, రాకేష్ ఉన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న పది పరీక్షలు

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

పదో తరగతి వారనఇషక పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరుగుతున్నాయని డీఈఓ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన ఇంగ్లీష్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 39 పరీక్ష కేంద్రాల్లో 6678 మంది విద్యార్థులకు గాను 6626 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. 52 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. మొత్తం హాజరు శాంతం 99.22గా ఉన్నట్లు తెలిపారు. సిర్పూర్ (టి) లోని పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాల్లో ఎస్పి సురేష్‌కుమార్, కాగజ్‌నగర్ డివిజన్‌లోని పలు పరీక్ష కేంద్రాలను డీఈఓ అశోక్‌తో పాటు పలు అధికారులు సందర్శించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**సిర్పూర్(టి), ప్రభాతవార్త :**



సిర్పూర్ (టి) మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ ఆలయాల్లో జయంతి వేడుకలు గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. టోంకిని హనుమాన్ ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. భక్తులు వారి మొక్కులు చెల్లించుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. టోంకిని ఆలయ కమిటి ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఒకరి ఆత్మహత్య

**చింతలమానేపల్లి , ప్రభాతవార్త :**



చింతలమానేపల్లి మండలంలోని కర్జెల్లి గ్రామానికి చెందిన అన్నం భీమయ్య (35) అనే వ్యక్తి గురువారం గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో దూకి ఆతన్మత్య చేసుకున్నాడు. ఎస్ఐ విజయ్ తెలిపిన వివరాల ప్రకారం... గత కొద్ది రోజుల నుండి భార్యాభర్తల మధ్య గొడద జరిగేదని భార్య తమ బంధువుల ఇంటికి వెళ్లిపోయింది. భీమయ్య మనస్థాపం చెంది వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. మృతుడికి భార్య పోషక్క, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు

**జైనూర్; ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు పలు గ్రామాల్లో గురువారం హనుమాన్ దినోత్సవ వేడుకలు భక్తులు, ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రంలోని హనుమాన్ మందిర్‌లోని కులకర్ణి పండిత్ మహరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూలు చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ కొడప హన్ను పటేల్, హనుమాన్ మందిర్ కమిటి అధ్యక్షుడు పడ్‌విజయ్, సభ్యులు ముత్యం వార్‌రమేష్, గజానంద్, సతీష్, లక్ష్మణ్, మున్న గిత్తే రవి, దడేకర్ శివానంద్, శ్రీనివాస్, లక్ష్మి, చంద్రశేఖట్, నాయకులు, ఆంజనేయ స్వామి, భీక్షాపరులు, ప్రజలు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

**ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :**



పేద మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద మంజూరైన నార్నూర్ మండలంలోని ఖంపూర్ గ్రామానికి చెందిన లచ్చుబాయికి రూ. రూ. 26 వేలు, నార్నూర్ మండలంలోని అన్నబాపునగర్‌కు చెందిన లావణ్యకు రూ. 21 వేల చెక్కులు ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు మంగ, తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణి

**కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త:**



హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కాగజ్‌నగర్ పట్టణంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మిబుక్‌స్టాల్ వద్ద ప్రసాదం పంపిణి చేశారు. ప్రసాదం పంపిణి కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ రాజకొండ గిరీష్‌కుమార్ ప్రారంభించి భక్తులకు ప్రసాదం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు కంభం పాటి సతీష్, రాచకొండ కిరణ్‌కుమార్, స్వామిశెట్టి రాజేందర్, చెలిమెల ప్రశాంత్, వైద్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌కు సన్మానం

**కెరమెరి,ప్రభాతవార్త:**



కెరమెరి ఇటీవల బదిలీపై కెరమెరికి వచ్చిన నూతన తహసీల్దార్ ఎండి జమీర్‌ని గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీపీ పెందూర్ మోతిరామ్ శాలువాతో సన్మానించారు. ఆయన వెంట సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కొమురం జ్ఞానేశ్వర్, జగన్నాథరావు, పేసా చట్టం మండల అధ్యక్షుడు భారత్, ఆత్రం సక్కు యూత్ ఫోర్స్ సభ్యులు సాగర్, తదితరులు ఉన్నారు.

# రైల్వే స్టేషన్ పరిశీలించిన రైల్వే డీఆర్ఎం

**-సమస్యలపై ఆరా**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఇటీవల నాందేడ్ డివిజనల్ రైల్వే మేనేజర్గా బాధ్యతలు స్వీకరించిన సునితా సర్కార్ గురువారం ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ను సందర్శించారు. రైల్వే స్టేషన్లో అందుబాటులో ఉన్న వసతుల వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ చుట్టు పక్కల పరిసరాలను పరిశీలించి, స్థానికంగా జరుగుతున్న పనుల తీరును పర్యవేక్షించారు. రైల్వే స్టేషన్కు సంబంధించిన వివరాలను స్థానిక అధికారులు ఆమెకు వివరించారు. వారికి అవసరమైన సూచనలు చేశారు. కాగా మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ డీఆర్ఎంను మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. రైల్వే పట్టాలకు అవతల వైపు ఉన్న ప్రజల సౌకర్యార్థం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం విషయమై చర్చించి పలు సూచనలు చేశారు. ఈమేరకు మున్సిపల్ చైర్మన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి రైల్వే, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు సర్వే నిర్వహించారని పేర్కొన్నారు. ఆయా కాలనీల ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం విషయాన్ని ఎమ్మెల్యే జోగురామన్న దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయించేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన డీపీఆర్ నివేదికను సైతం రూపొందించి రైల్వే అధికారులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తలమడుగు మండల కేంద్రంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే హనుమాన్ ఆలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సాయంత్రం డీజే చప్పుళ్లతో జై హనుమాన్ జై జై శ్రీరామ్ నినాదాలతో మండల కేంద్రంలో హిందూ పాటలతో పుర వీధులలో హనుమాన్ శోభాయాత్రను నిర్వహించారు. ఈర్యాలీలో యువత, మహిళలు పెద్దలు సాంస్కృతిక నృత్యాలు చేస్తూ ఆనందంగా జయంతి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం తలమడుగు గ్రామం నుంచి రామకోటి పూర్తి చేసిన రామభక్తుడు మధన్ సౌవారి వారి ధర్మపత్నిని ఆంజనేయ స్వామి నిర్వహణ సభ్యులు ఘనంగా



సన్మానించారు. ఈకార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి సభ్యులు, యూత్ సభ్యులు, మహిళలు, చిన్నారులు, పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ఉట్నూర్, ప్రభాతవార్త:

మండలంలోని లక్కారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న బంగారుగూడ ప్రాంతంలో పురాతనమైన హనుమాన్ విగ్రహం వద్ద అక్కడ గుడి నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు. ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ చేతుల మీదుగా పురాతన హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి గుడి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఇక్కడ పురాతనంగా వెలిసిన హనుమాన్ విగ్రహం అతి పవిత్రమైనదని ఇక్కడ పూజలు చేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి హాజరై పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు భక్తు రాజన్న, దళిత నాయకులు కొత్తపెల్లి మహేందర్, రామ్జీగోండ్ నగర్ పటేల్, సలాం దేవరావు గ్రామ పటేల్, కాత్లే హుస్సేన్రావు, అరికెళ్ల దుర్గయ్య, గంగన్నపేట గ్రామ నేతకానీ గ్రామ పెద్ద



రాజమల్లు పాల్గొన్నారు.

## జగదాంబ దేవి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని శ్యామ్నాయక్ తండా గ్రామంలో శ్రీ జగదాంబ దేవి సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 50లక్షలతో దేవాలయ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం దేవాలయాలను ప్రత్యేకంగా దృష్టి పెట్టి అభివృద్ధి చేపట్టిందన్నారు. ఈకార్యక్రమంలో ఉట్నూర్ ఎంపీపీ పంద్రా జైవంతురావు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సిపిఆర్ ప్రక్రియపై అవగాహన సదస్సు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రస్తుతం సంభవిస్తున్న గుండెపోటు మరణాలకు సంభవించిన అవగాహన సదస్సు గురువారం పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి యుపిహెచ్సి డాక్టర్ మానస సిపిఆర్(గుండె పునర్నిర్మాణం) గురించి తెలియజేస్తు ఇది ఒక వ్యక్తి యొక్క శ్వాస లేదా హృదయ స్పందన ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర, ప్రాణాలను కాపాడే ప్రక్రియ అని అలాగే (విద్యుత్ షాక్, గుండెపోటు, నీటిలో మునిగిన వారికి చేసే ప్రక్రియ) గురించి క్యాతనపల్లి మున్సిపాలిటీ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో పురపాలక సంఘం కమిషనర్ వెంకటనారాయణ, మేనేజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## భక్తి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి

**- మాజీ ఎంపీ నగేష్**

**-కోసాయి హనుమాన్లో ప్రత్యేక పూజలు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



భక్తి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని మాజీ ఎంపీ గోడం నగేష్ అన్నారు. తలమడుగు మండలంలోని కోసాయి గ్రామంలో వెలసి ఉన్న పురాతన అభయాంజనేయ స్వామిని గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ నిర్వహించిన కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుభాష్, ఎంపీటీసీ హనుమంతు, జిల్లా నాయకులు చంద్రకాంత్, మండల నాయకులు జక్కుల ప్రభాకర్, నారాయణ, బొండ్ల వెంకటస్వామి, ఏడీసీసీ డైరెక్టర్ పెందూర్ వనమాల, రఘునాథ్, శ్రీనివాస్రెడ్డి పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



హనుమాన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణంలోని పలు హనుమాన్ ఆలయాల వద్ద మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ కాలనీవాసులతో కలిసి ప్రత్యేక పూజలు చేపట్టారు. మొదట సొంత వార్డులోని శాంతినగర్ హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఇంద్రానగర్లోని వీరాంజనేయ స్వామి, మహాలక్ష్మివాడలోని హనుమాన్ ఆలయం, అనంతరం వడ్డెర కాలనీలోని విజయ ఆంజనేయ స్వామి ఆలయాలను సందర్శించుకున్నారు. అనంతరం అన్నదాన ప్రసాదాన్ని సేవ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గురువారం హనుమాన్ జయంతి వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం హనుమాన్ మందిరాల వద్ద భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా హనుమాన్ విగ్రహాన్ని డీజే పాటలతో యూత్ సభ్యులు ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, ఆడే గజేందర్, కాంగ్రెస్ నాయకులు, బీజేపీ నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో "బలగం" ప్రదర్శన

**హాజీపూర్, ప్రభాతవార్త**

ఇటీవల తెలంగాణ గ్రామీణ ప్రాంత నేపథ్యంలో విడుదలై విశేష ఆదరణ పొందిన బలగం సినిమా ఇప్పుడు గ్రామాల్లో ప్రర్శనలకు వేదికగా మారింది. హాజీపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు గ్రామస్థులకు ఈ సినిమాను చూపించేందుకు సిద్ధమయ్యారు. సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారు. సోమవారం రాత్రి మండలంలోని పద్దనపల్లి గ్రామంలో సర్పంచ్ గొల్ల శ్రీనివాస్ ప్రదర్శించారు. బుధవారం రాత్రి రాపల్లి గ్రామంలో సర్పంచ్ అనే మల్లేష్, ఎంపీపీ మందపల్లి స్వర్ణలతశ్రీనివాస్, ఉపసర్పంచ్ నర్సయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బిగ్ స్క్రీన్ పై బలగం సినిమాను ప్రదర్శించారు. గురువారం రాత్రి నర్సింగాపూర్ గ్రామంలో ఎంపీపీ మందమల్లి స్వర్ణలత శ్రీనివాస్, సర్పంచ్ మట్టపల్లి మంజుల సత్యనారాయణ రావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సినిమాను ప్రదర్శించారు. ప్రజలంతా పెద్దసంఖ్యలో తరలివచ్చి సినిమాను తిలకించారు. పాతకాలంలో విధుల్లో సినిమాల ప్రదర్శన జరిగేవని, చాల రోజుల తర్వాత బలగం సినిమాతో మళ్లీ సంప్రదాయం మొదలైందని, పల్లె ప్రజలు ముచ్చటిస్తున్నారు. కుటుంబ సభ్యులు మధ్య విలువలు, బంధాలు, విలువలు, తదితర వాటిపై హత్తుకునేలా సినిమాలో చూపారని గ్రామస్థులు తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు వంట సామాగ్రి పంపిణి

**హాజీపూర్, ప్రభాతవార్త**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో మండలంలోని పెద్దంపేట గ్రామపంచాయతీ పరిధిలోని కోలంగూడ గిరిజన గూడెంలో నిరుపేద కుటుంబాలకు వంట సామాగ్రి పంపిణి చేశారు. ఈ



సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత నెలలో కోలంగూడ నివాసులకు బ్లాంకేట్స్, హైజనిక్ కిట్లు అందించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా వైస్ చైర్మన్ చందురి మహేందర్, జిల్లా కోశాధికారి పడాల రవీందర్, జిల్లా కమిటి సభ్యులు కాసర్ల శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటి జీవితకాల సభ్యుడు కాసర్ల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓడిఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం

**జన్నారం, ప్రభాతవార్త**



ఓడిఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం అని జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ సమన్వయకర్త రాజేందర్ అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ రెండవ భాగంలో చేయవలసిన పనుల గురించి గురువారం రోజున జన్నారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల సర్పంచులకు. పంచాయతీ కార్యదర్శులకు, వివో లీడర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించారు మొదటి దశలో భాగంగా బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చి దిద్దడానికి చేయవలసిన అంశాలు దానికి సంబంధించి అమలు చేయాల్సిన విధానాలు సుస్థిరత, తడి, పొడి చెత్త వ్యర్థపు, నీరు, ప్లాస్టిక్ నిర్వహణ తదితర అంశాలపై అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అరుణ రాణి, ఎంపిఓ రమేష్, ఏపిఓ రవీందర్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, విఓఏలు, క్షేత్ర సహాయకులు ట్రైనర్ మల్లేష్, మహిళ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులతో భారీ వర్షం

**సిర్పూర్(టి), ప్రభాతవార్త :**



సిర్పూర్ (టి) మండలంలోని డోర్‌పెల్లి, లోనవెల్లి గ్రామాల్లో గురువారం రోజున ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి రెండు విద్యుత్ స్తంభాలు, నాలుగు ఇండ్ల రేకులు గాలికి కూలిపోయాయి. లోనవెల్లిలో ఒకరిది ఇంటిపై కప్పు రేకులు పూర్తిగా కుప్పకూలాయి. ఈ అకాల వర్షంతో పంటలకు నష్టం కలుగుతుందని రైతులు తెలిపారు.

## బెల్లంపల్లిలో హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా సాయిభోజన్

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం బెల్లంపల్లి పట్టణంలోని పలుచోట్ల బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు అధ్వర్యంలో సాయి భోజన్ నిర్వహంచారు. మధ్యాహ్నం సమ యంలో పట్టణంలోని కాంటా, కాల్ టెక్స్, బజార్ ఏరియాలలో



యాచ కులకు, అనాథలకు అన్నార్థులకు సాయి భోజన్ అన్నదానం పంపిణీ చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. దేశమంతా ప్రతిష్టాత్మకంగా జరుపుకుంటున్న హనుమంతుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నదానం చేపట్టడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ప్టణంలోని పలు చోట్ల ముఖ్య చౌరస్తాలలో భోజనం ప్యాకెట్లు పంచిపెట్టినట్లు తెలిపారు. అన్నార్థులందరికి అన్నం దొరకాలనే సదుద్దేశంతో తాము నిత్య అన్నదాన సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు వ్యవస్థపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ఇంత గొప్ప పుణ్యకార్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని వివరించారు.

## వైభవంగా వీరహనుమాన్ జన్మోత్సవం

### - ఆకట్టుకున్న కుస్తీ పోటీలు

**ముధోల్, ప్రభాతవార్త :**





ముధోల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న హనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ జన్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ముధోల్ మండల కేంద్రంలోనఇ నాందేడ్ గల్లీ హనుమాన్ మందిరం, మహాలక్ష్మి వీధి దక్షిణ ముఖ హనుమాన్ మందిరం, కాల హనుమాన్ మందిరం, కోలి గల్లీ, బ్రాహ్మణ్‌గల్లి దక్షిణ ముఖ హనుమాన్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ దీక్షాపరులు, భక్త బృంధం హనుమాన్ చాలీసా పారాయణం, భజన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో ఎక్కడచూసినా హనుమాన్ జన్మోత్సవ వేడుకల సందడి కనిపించింది. ఈ సందర్భంగా జఠాశంకర్ ఆలయం వద్ద గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో కుస్తీపోటీలు నిర్వహించారు. ఏటా నిర్వహించే ఈ కుస్తీ పోటీలను వీక్షించడానికి భారీగా ప్రజలు తరలివచ్చారు. పోటీల్లో తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి మల్లయోధులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారకు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతి అందజేశారు.

### ఒంటి చేత్తో బరిలోకి...

మహారాష్ట్ర, ధర్మాబాద్ నియోజకవర్గం కర్కెల్లి గ్రామానికి చెందిన గణేష్‌కఉ కుస్తీ అంటే ప్రాణం. తన కుటుంబ సభ్యుల వద్ద కుస్తీ నేర్చుకుని చిన్నప్పటి నఉంచి పోటీలకు హాజరవుతున్నాడు. ఐదారేళ్ల క్రితం రైలు ప్రమాదంలో గాయపడగా గణేష్ కుడిచేయి కోల్పోయాడు. గణేష్ ఒంటిచేత్తో కుస్తీ పట్టి విజయం సాధించాడు. ఈ సందర్భంగా అతనిని పలువురు అభినందించారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలపై అవగాహన సదస్సు

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న 7500 ఉద్యోగాలకు ఇటీవల స్టాఫ్ సెలెక్షన్ కమీషన్ నోటిఫికేషన్ వెలువరించిన దృష్ట్యా కాగజ్‌నగర్ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు సీజిఎల్ నోటిఫికేషన్‌కి సంబంధించి కళాశాలలో కెరిర్ గైడెన్స్ విభాగం తరపున అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపల్ డి.లక్ష్మినర్సింహం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులు సైతం ఈ ఉద్యోగాలకు పోటీపడడానికి ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు తెలిపారు. అనంతరం ఎంపిక విధానం, సిలబస్,దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పించారు.

## త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

**కౌటాల, ప్రభాతవార్త :**



కౌటాల, చింతలమానేపల్లి మండలాల పరిధిలో మన ఊరు మన బడిలో ఎన్నికైన పాఠశాలల అభివృద్ధి పనులు ఈనెల చివరికల్లా పూర్తి చేయాలని డీఈఓ అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇరు మండలాలలోని మన ఊరు మనబడి కింద ఎన్నికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికైన పాఠశాలల పనులు ఎంత వరకు పూర్తిచేరని, ఇంకా ఎంత పని చేయాల్సి ఉందని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పనులు అయిన వెంటనే రికార్డు చేసి బిల్లులు అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు డుబ్బుల నానయ్య, బసర్కర్ విశ్వనాథ్, ఎంఈఓ సోమయ్య, ఎస్ఓలు సత్యనారాయణ మూర్తి, భరత్, ఏఈలు భద్రుద్దీన్, రవికిరణ్, సీఆర్‌పిలు ప్రకాష్, మహేష్, రవి, మిస్తుల్లాజీ, సీసీఓ సుమన్, ఎస్ఎంసీ చైర్మన్లు, కాంట్రాక్టర్లు, ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## ఘనంగా హనుమాన్ జన్మదిన వేడుకలు

**చింతలమానేపల్లి, ప్రభాతవార్త :**



చింతలమానేపల్లి మండల కేంద్రంలోని వీర ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జన్మదిన వేడుకలు భక్తులు,ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఎంపీపీ డుబ్బుల నానయ్య కొబ్బరికాయ కొట్టి హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించారు. మండల కేంద్రంలోని వీర హనుమాన్ మందిర్ నుండి ప్రధాన వీధుల గుండా హనుమాన్ శోభయాత్రను కొనసాగించారు. పురుషోత్తం చారి అయ్యగారు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు వీరాంజనేయ ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందుకమిటి సభ్యులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## ముధోల్‌లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ముధోల్, ప్రభాతవార్త :**

అభివృద్ధి బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని బీజేపీ ముధోల్ మండల అధ్యక్షులు కోరి పోతన్న అన్నారు. బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ముధోల్‌లోని కోలిగల్లీలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రధాని నాయకత్వంలోనఇ కేంద్రంలో ప్రభుత్వ ప్రజా సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పార్టీని మరింత పటిష్టపరిచి రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు విష్ణు, భూమేష్, లక్ష్మణ్, శ్రీకాంత్, పోతన్న, సాయినాథ్, కిషన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని ముందస్తు సాధించాలి

**-రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదక ప్రాధాన్యం ఇవ్వాలి**
**-శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త

ఆర్కే 5,6 గ్రూప్ గనుల 2023-2024 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని ముందస్తుగా సాధించాలి శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి అన్నారు. ఆర్కే 5,6 గ్రూప్ ఏజెంట్ కార్యాలయంలో ఉత్పత్తి లక్ష్య సాధనకు అవలంభించాల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో ఆర్కే 5,6 గ్రూప్ గనులకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఏరియాలోనే ఆర్థిక సంవత్సరం ముగింపు కాకముందే తమ ఉత్పత్తి లక్ష్యాను సాధించడం అనావాయితీగా వస్తుందని అన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సంస్థ అభివృద్ధి చెందాలంటే వ్యయాలను తగ్గించుకొని ఆదాయం



పెంచుకోవడానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఎస్.డి.ఎల్, ఇతర యంత్రాలకు సంబంధించిన పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. యంత్రాలు, యంత్ర పరికరాలకు సంబంధించిన ఆవశ్యకతను సంబంధిత ఇంజనీర్లు పరిశీలించి దానికి అనుగుణంగా ప్రణాళిక వేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడి, ఏజెంట్ ఏవీ రెడ్డి, ఆర్కే 5 గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్, ఆర్కే 6గని ఇంచార్జి మేనేజర్ కె.శ్రీనివాస్, డీజీఎంలు చిరవింజీవులు, శివ రావు, ఇంచార్జ ఏరియా రక్షణాధికారి కె. వెంకటేశ్వర్ రెడ్డి, గ్రూప్ ఇంజనీర్ వీరన్న, ఆర్కే 5 గని రక్షణాధికారి శివయ్య, ఇంజనీర్లు రాధాకృష్ణ, శ్యామ్, సినియర్ ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, సర్వే అధికారులు ఎస్కె వర్మ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి బాలుడి మృతి

సారంగాపూర్, ప్రభాతవార్త :





సారంగాపూర్ గ్రామానికి చెందిన ఉడత స్వప్న, నర్సయ్య దంపతులకు నలుగురు పిల్లలు సంతానం. సుమారు 11 నెలల క్రితం ఆరోగ్యం బాగాలేక ఆమె భర్త చనిపోయాడు. అయితే ఆమె రెండవ సంతానం అయిన ఉడత గణేష్(14) అనే బాలుడు బడికి వెళ్తూనే కుటుంబ పోషణ భారం కాకుండా సారంగాపూర్ గ్రామంలోని ఒక టెంట్ హౌస్ నందు పార్ట్‌టైంగా పనిచేస్తున్నాడు. అయితే నిన్న సాయంత్రం సమయంలో పనిలో భాగంగా టెంట్ హౌస్ సామానులు కడగడానికి అడెల్లి గ్రామ శివారులో గల చెరువు వద్దకు వెళ్లాడు. అక్కడ టెంట్ హౌస్ సామానులు కడుతున్న క్రమలో బాలుడు ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయి ఈత రాక మరణించాడని సారంగాపూర్ ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు. ఈతరాని తన కొడుకును చెరువువద్దకు తీసుకుని వెళ్లి ప్రమాదానికి కారణమైన టెంట్‌హౌస్ ఓనర్‌మీద చర్యలు తీసుకోవాలని బాలుడి తల్లి పేర్కొన్నారు. తల్లి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై తెలిపారు.

## మంత్రి కొప్పుల ఈశ్వర్ కలిసిన నేతకాని మహార్ సంక్షేమ సంఘం నాయకులు

మందమర్రి టౌన్, ప్రభాతవార్త



నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షలు దుర్గం రాజేష్ తెలంగాణ రాష్ట్ర ఎస్సి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను నేతకాని మహార్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి, అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ నియమించింది. అందుకుగాను కొప్పుల ఈశ్వర్‌ను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మంత్రికి నేతకాని కులస్తుల సమస్యలతో పాటు రాష్ట్రంలో దళితుల సమస్యల పట్ల పలు సమస్యలను వివరించి వారికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ చైర్మన్ దుర్గం నరసయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు, రాష్ట్ర నాయకులు బోర్లకుంట దీపక్ కుమార్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి రాంటెంకి విజయ, మంచిర్యాల జిల్లా ఇంచార్జి సునార్కర్ రాంబాబు, పెద్దపల్లి జిల్లా భూపాల ధర్మపూరి జిల్లా అధ్యక్షుడు దుర్గం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్ కాషాయమయం

**... భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో భారీ హనుమాన్ శోభాయాత్ర**
**... ఆకట్టుకున్న హనుమాన్, ఛత్రపతి శివాజి,రాముని భారీ విగ్రహాలు**

కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త:

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ముందుగా హనుమాన్ మందిరంలో పండితులచే హోమం నిర్వహించి అనంతరం నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ముఖ్య అథితిగా పాల్గొని కొబ్బరి కాయ కొట్టి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ శోభాయాత్రలో ప్రత్యేకంగా హైదరాబాద్ నుండి తెప్పించిన హనుమాన్,ఛత్రపతి శివాజి,రాముని భారీ విగ్రహాలతో శోభాయాత్రను నిర్వహించారు. మహారాష్ట్ర నుండి వచ్చిన బ్యాండ్ ప్రత్యేకంగా ఆకుట్టకుంది. ఈ శోభాయాత్ర బాలభారతీ పాఠశాల వద్ద గల హనుమాన్ మందిరం నుండి ప్రారంభమై రాజీవ్ చౌరస్తా నుండి ప్రధాన వీధుల గుండా అంబేద్కర్ చౌరస్తా, లారీ చౌరస్తా మీదుగా తిరిగి హనుమాన్ మందిరం వద్ద చేసుకుంది. ఈ శోభాయాత్రలో జై శ్రీరామ్, జై హనుమాన్ అంటూ నినాదాలు



చేస్తూ హనుమాన్ మాలాధరరించిన స్వాములు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాషాయ జెండాలతో పట్టణ ప్రధాన వీధులు పూర్తిగా కాషాయమయంగా మారింది. శోభాయాత్రలో పలువురు నాయకులు, వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో శీతలపా నియాలు, నీరు,పండ్లు పంపిణి చేశారు. రాజీవ్ చౌరస్తాలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి, బీజేపి నాయ కుడు పాల్వాయి హరీష్ బాబు ఆధ్వర్యంలో పండ్లు, జ్యూస్ పంపిణి చేశారు. ఈ శోభాయాత్రలో ఆర్యవైశ్య సంఘం వారు ప్రత్యేక దుస్తులు ధరించి ముందుగా కన్యకా పరమేశ్వరి ఆలయం నుండి ర్యాలీగా మహిళలు, యువకులు బయల్దేరి హనుమాన్ మందిరం వద్దకు చేరుకుని ప్రత్యేక నినాదాలతో శోబాయాత్రలో పాల్గొన్నారు. హనుమాన్ ఆలయం వద్ద వచ్చిన భక్తులకు పూజారి తీర్థ ప్రసాదాలు అందించారు. సందర్బంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఆదేశాల



మేరకు, అడిషనల్ ఎస్పీ అచ్చేశ్వర్ ఆధ్వ ర్యంలో కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, పట్టణ సీఐ బుద్దెస్వామి, కాగజ్‌నగర్ పట్టణ ఎస్ఐలు చంద్రశేఖర్, రాజ్యలక్ష్మి, సిర్పూర్ (టి) దీ కొండ రమేష్‌లు భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. పర్యవేక్షణలో భాగంగా కుమ్రం భీం ఆసిపాబాద్ జిల్లా ఎస్పి సురేష్ కుమార్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా ఈ శోభాయాత్రను కొనసాగే విధంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు,మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్, బీజేపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, బీజేపి నాయకులు పాల్వాయి హరీష్‌బాబు, భజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ శివాగౌడ్, భజరంగ్‌దల్ సభ్యులు, పట్టణ ప్రజలు, హనుమాన్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సంఘాన్ని అభివృద్ధి పరుస్తాం

**-ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణలోని ప్రతి సంఘాన్ని అభివృద్ధి పరుస్తామని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తలమడుగు మండలంలోని ఖోడద్ గ్రామంలో గంగపుత్ర సంఘం భవనాన్ని గురువారం ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క సంఘాన్ని అభివృద్ధి ప్రస్తామన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కన్నబిడ్డల్లా చూసుకుంటున్నామన్నారు.ప్రతి ఇంట్లో తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న ఏదో ఒక సంక్షేమ పథకం వస్తుందన్నారు. త్వరలో గ్రామ గంగపుత్ర సంఘానికి నా వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సాకి ఆనంద్‌రావు, కన్వీనర్ తోట వెంకటేష్, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, నాయకులు జీవన్‌రెడ్డి, ప్రకాష్, గంగాధర్, పొచ్చన్న, గజానంద్, మహేష్, శాస్త్రి, సత్యనారాయణ, లక్ష్మణ్, రామ్ కిషణ్, ప్రమోద్, సంతోష్ పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండలంలోని పోల్లుగూడ గ్రామంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా నూతనంగా నిర్మించిన మందిరాన్ని గ్రామ పటేల్ కొరెంగ శంభు ఆధ్వర్యంలో కొడప వినాయకరావు మహారాజ్ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పలు గ్రామాల భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ఘనంగా హనుమాన్ జయంతిని జరుపుకున్నారు. ఈ ప్రారంభోత్సవానికి మండల ఎస్సై సునీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెందూర్ ప్రభాకర్, పుర్కా బాపురావు, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు గొడం గణేస్, జిల్లా మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి పెందూర్ పుష్పాలత, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమరే నాగోరావ్, ముకాడే ఉత్తమ్,భారత్, చిత్రు, సురేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఉద్యోగ మేళా మహోత్సవం

జన్నారం, ప్రభాతవార్త

అంతర్జాతీయ ఉద్యోగ మేళా మహోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని జన్నారం ఐటిఐ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రోజున ఆయన మాట్లాడుతూ జన్నారం పరిసర ప్రాంతంలోని పదవతరగతి ఇంటర్ ఐటిఐ డిప్లొమా డిగ్రీ అర్హతలు ఉండి పాస్పోర్ట్ కలిగి ఉద్యోగం కోసం వేచి ఉన్న యువతి యువకులు అందరూ విదేశాలలో పనిచేయుటకు నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్(ఎన్ఎస్‌డిపి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొదటి అంతర్జాతీయ ఉద్యోగ మేళా మహోత్సవంలో పాల్గొనడానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

